## సాగర్ స్పిల్‌వే గుంతల పూడ్చివేతకు చర్యలు

● మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హాలియా, జనవరి 7 : నాగార్జునసాగర్ స్పిల్‌వే మీద పడిన గుంతలను పూడ్చివేతకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. అందుకు గానూ ఐఐటీ రూర్కివారి ఆధ్వర్యంలో అధ్యయనం నిర్వహించాలని నీటిపారుదలశాఖ అధికారులను ఆదేశించారు. నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డితో కలిసి మంగళవారం హైదరాబాద్ జలసౌధలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. నెల్లికల్లు ఎత్తిపోతల పథకాన్ని త్వరగా పూర్తి చేయాలన్నారు. హైలెవల్, లోలెవల్ కెనాల్ మధ్య చేపట్టిన లింక్ కెనాల్ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. అనుముల చెక్‌డ్యాం నిర్మాణానికి పాలనా పరమైన అనుమతులు మంజూరు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. సమావేశంలో నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జ, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, ఆర్‌ఆర్ కమిషనర్ వినయ్‌కృష్ణారెడ్డి, నల్లగొండ ఎస్ఈ అజయ్‌కుమార్, సీఈ శ్రీధర్ పాల్గొన్నారు.

## రోడ్డు పనులను నాణ్యతతో పూర్తి చేయాలి

● ఎమ్మెల్యే బాలూనాయక్


రోడ్డు పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బాలూనాయక్

చందంపేట(దేవరకొండ), జనవరి7 : దేవరకొండలోని పర్వత రావు చెర్వు కట్ట నుంచి చెన్నారం గ్రామం వరకు చేపడుతున్న రోడ్డు పనులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ ఆదేశించారు. మంగళవారం రోడ్డు పనులను ఆయన పరిశీలించారు. నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జమునా మాధవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, నాయకులు ఉన్నారు.

## హెచ్‌ఎంపీవీ వైరస్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

● ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీఎల్‌ఆర్

మిర్యాలగూడ, జనవరి 7: ప్రపంచాన్ని భయాందోళనకు గురిచేస్తున్న హెచ్‌ఎంపీవీ వైరస్ అంత ప్రమాదం కానప్పటికీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సూచించారు. మంగళవారం పట్టణంలోని ఏఆర్‌సీ గార్డెన్స్‌లో ఐఎంఏ మిర్యాలగూడ, ప్రభుత్వ ఉపాధ్యాయుల సహకారంతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు. వైరస్ మెల్లగా మన దేశంలోకి వ్యాపిస్తుందని, అది మిర్యాలగూడ నియోజకవర్గంలోకి రాకుం డా ముందుగానే కట్టడి చేసేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. హెచ్‌ఎంపీవీ వైరస్ పిల్లలకు అధికంగా సోకే అవకాశం ఉన్నందున తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్, వైద్యులు, ఎంఈఓలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అభ్యసనాభివృద్ధి పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

● డీఈఓ భిక్షపతి

దామరచర్ల, జనవరి 7: అభ్యసనాభివృద్ధి కార్యక్రమాల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డీఈఓ బొల్లారం భిక్షపతి హెచ్చరించారు. మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ ఆశ్ర మ పాఠశాల, జడ్పీహెచ్‌ఎస్, పీఎస్ వీర్లపాలెం పాఠశాలను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త మెనూ ప్రకారం భోజనం పెట్టాలని, రుచికరమైన పౌష్టికాహారం అందించాలన్నారు. ఆయన వెంట ఎంఈఓ బాలాజీనాయక్, ప్రత్యేకాధికారి అరుణ, హెచ్‌ఎం. పుష్పలత, ఏ.శంకర్ ఉన్నారు.

## వాహన డ్రైవర్లు నిబంధనలు పాటించాలి

● ఏఎస్పీ మౌనిక

ఏఎస్పీ మౌనికను సన్మానిస్తున్న ఆర్టీసీ సిబ్బంది

చందంపేట(దేవరకొండ), జనవరి 7 : ఆర్టీసీ డ్రైవర్లు రోడ్డు భద్రతా నిబంధనలు పాటించి ప్రయాణికులను సురక్షితంగా వారి గమ్య స్థానానికి చేర్చాలని ఏఎస్పీ పి.మౌనిక సూచించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం దేవరకొండ ఆర్టీసీ డిపోలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. డ్రైవర్లు బస్సు నడిపే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. అనంతరం ఏఎస్పీని ఆర్టీసీ సిబ్బంది సన్మానించారు. కార్యక్రమంలో సీఐ నర్సింహులు, డిపో మేనేజర్ రమేశ్‌బాబు, అసిస్టెంట్ మేనేజర్ సైదులు, ఎంఎఫ్‌ఓ కృష్ణయ్య పాల్గొన్నారు.

## టీపీయూఎస్ డైరీ ఆవిష్కరణ

డైరీ, క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంఈఓ అమృతాదేవి

గట్టుప్పల్, జనవరి7 : తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని మంగళవారం మండల కేంద్రంలో ఎంఈఓ అమృతాదేవి ఆవిష్కరించారు. అనంతరం కొత్తగా ఎన్నికైన టీపీయూఎస్ మండలాధ్యక్షుడు గుం డాల నరసింహ, ప్రధాన కార్యదర్శి బొల్లం మల్లేశ్, కోశాధికారి అక్కినపల్లి శేఖర్‌ను సన్మానించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు బండారు శ్రీశైలం, చిలుకూరు కేశవులు, మంజులత, పరమేశం, చారి, దామోదర్‌రెడ్డి పాల్గొన్నారు.

## పట్టాల తప్పిన గూడ్స్

దామరచర్ల, జనవరి7 : ఆంధ్రా రాష్ట్రం పల్నాడు జిల్లా నడికుడి – పొందుగుల రైల్వే స్టేషన్ల మధ్య సోమవారం అర్ధరాత్రి గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. రైల్వే అధికారులు తెలిపిన వివరాల పకారం.. గుంటూరు నుంచి సికింద్రాబాద్ వస్తున్న గూడ్స్ రైలు ఒక బోగి జీఎం.744 వద్ద పట్టాలు తప్పింది. దాంతో ఈ మార్గంలో ప్రయాణించే తిరుపతి వెళ్లే స్పెషల్‌ట్రైన్, నర్సాపూర్, డెల్టా, చెన్నై ఎక్స్‌ప్రెస్ రైళ్లను విష్ణుపురం, మిర్యాలగూడ, నల్లగొండ రైల్వే స్టేషన్లలో గంటన్నరకు పైగా నిలిపివేశారు. గుంటూరు, పిడుగురాళ్ల నుంచి రైల్వే అధికారులు, సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని పట్టాలు తప్పిన రైల్వే బోగీని తొలగించారు. రైలు పట్టాలకు మరమ్మతులు నిర్వహించిన అనంతరం రైళ్ల రాకపోకలను పునరుద్ధరించారు.

## జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌లో విద్యార్థుల ప్రతిభ

చందంపేట(దేవరకొండ), జనవరి7 : ఈ నెల 3,4,5 తేదీల్లో నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌లో దేవరకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చి ద్వితీయ బహుమతి అందుకున్నారు. 'హైడ్రాలిక్ క్రేన్' అంశంపై రూపొందించిన ప్రాజెక్టుకు జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం దక్కినట్లు హెచ్‌ఎం నర్సింహారెడ్డి తెలిపారు. మంగళవారం సైన్స్ ఫెయిర్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో పాటు ప్రాజెక్టు గైడ్ టీచర్ పాత్లావత్ శ్రీనును ఆయన అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వృద్ధురాలి ఆత్మహత్య

చిట్యాల, జనవరి 43 : అనారోగ్య కారణాలతో వృద్ధురాలు ఆత్మహత్య చేసుకున్న ఘటన చిట్యాలలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. చిట్యాలలోని పెద్దబావిగూడెం ప్రాంతానికి చెందిన సామ ఎల్లమ్మ(70) కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నది. మంగళవారం మధ్యాహ్నం ఆమె భర్త రాంరెడ్డి పొలం వద్దకు వెళ్లిన తర్వాత ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుంది. సాయంత్రం భర్త వచ్చి ఎంత పిలిచినా తలుపు తెరువక పోవడంతో చుట్టు పక్కల వారి సాయంతో తలుపులు బలవంతంగా తొలగించి ఇంట్లోకి వెళ్లి చూడగా అప్పటికే మృతి చెందింది. మృతురాలికి కుమారుడు, కూతురు ఉన్నారు.

## గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉత్తమ వైద్యం అందించాలి

● కలెక్టర్ ఇలా త్రిపాఠి

టీఆర్‌టీఎఫ్ క్యాలెండర్, డైరీని ఆవిష్కరిస్తున్న కలెక్టర్

నల్లగొండ, జనవరి 7: గ్రామీణ ప్రాంతాల్లో పాము, కుక్క కాటు వల్ల ఎవరూ చనిపోకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు ఉత్తమ వైద్యం అందించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని ఉదయాదిత్య భవన్‌లో పారిశుధ్య, ఆరోగ్య విషయాలపై ఆయా శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. గ్రామాల్లో ఆహార పదార్థాలు ఎక్కడ పడితే అక్కడ పడేయడం వల్ల వాటి కోసం వచ్చిన కుక్కలు ప్రజలపై దాడి చేస్తున్నట్లు తెలిపారు. కలెక్టర్ పారిశుధ్య లోపం లేకుండా చర్యలు తీసుకోవాలని పంచాయతీ అధికారులకు సూచించారు. పొలం గట్ల వద్ద పాముకాటుకు గురైన వారికి సకాలంలో చికిత్స అందించి ప్రాణాన్ని కాపాడాలని సూచించారు. ఈ విషయమై గ్రామీణ ప్రాంతాల్లో వైద్య, పంచాయతీ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో కుక్కలను, కోతులను చంపవద్దని, ఊరికి దూరంగా వదిలి పెట్టడం గానీ, మున్సిపాలిటీ సిబ్బందికి అప్పగించడం గానీ చేయాలన్నారు. పీహెచ్‌సీ సిబ్బంది గ్రామాల్లో అందుబాటులో ఉండి గ్రామీణులకు వైద్యం అందించాలన్నారు. ఉత్తమ సేవలు అందించిన వెలిమినేడు, అడవిదేవులపల్లి వైద్యాధికారులను కలెక్టర్ అభినందించారు. సమావేశంలో డీఎంహెచ్‌ఓ పుట్ల శ్రీనివాస్, డీసీహెచ్‌ఓ మాతృ, జడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి, డీపీఓ వెంకయ్య పాల్గొన్నారు.

### టీఆర్‌టీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

నల్లగొండ : టీఆర్‌టీఎఫ్ డైరీ, క్యాలెండర్‌ను మంగళవారం కలెక్టర్ ఇలా త్రిపాఠి తన చాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు. అనంతరం డీఈఓ భిక్షపతితో కూడా ఆవిష్కరింపజేశారు. సంఘం నాయకులు మారెడ్డి అంజిరెడ్డి, నిమ్మనగోటి జనార్దన్, తరాల పరమేశ్, మల్లయ్య, జానికిరెడ్డి, సైదులు పాల్గొన్నారు.

## చైనా మాంజా వాడితే చర్యలు

● ఎస్పీ శరత్‌చంద్ర పవార్

నల్లగొండ, జనవరి 7: సంక్రాంతి సందర్భంగా పతంగులకు చైనా మాంజా వాడడాన్ని జిల్లాలో నిషేధించామని, దానిని వాడిన వారిపై చర్యలు తీసుకుంటామని ఎస్పీ శరత్ చంద్రపవార్ మంగళవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. సంక్రాంతి సందర్భంగా చిన్న పిల్లలు సరదాగా ఎగరేసే పతంగులకు నైలాన్, సింథటిక్‌తో తయారు చేసిన చైనా మాంజా వాడటం వల్ల మనుషులు, పక్షులు, జంతువులకు ప్రమాదం జరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. చైనా మాంజా వాడి పడేస్తే అవి చెట్లకు, ఎలక్ట్రిక్ వైర్లకు తగిలి వేలాడుతూ ఉంటాయని, దాని వల్ల కూడా ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. చైనా మాంజాను విక్రయించవద్దని, ఒకవేళ పాత స్టాక్ ఉంటే దానిని వెంటనే తొలగించాలని సూచించారు. ఎవరైనా చైనా మాంజా విక్రయిస్తే 100 నంబర్‌కు కాల్ చేయాలని సూచించారు.

## పేదలకు ఉచిత వైద్య సేవలు అభినందనీయం

● డీఎస్పీ రాజశేఖర్‌రాజు

మాట్లాడుతున్న డీఎస్పీ రాజశేఖర్‌రాజు

మాడ్గులపల్లి, జనవరి 7: గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచిత వైద్యసేవలు అందించడం అభినందనీయమని మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్‌రాజు అన్నారు. మంగళవారం మండలంలోని తోపుచర్ల గ్రామంలో న్యూజెరూసలేం మినిస్ట్రిస్ ఆధ్వర్యంలో ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హోప్ సహకారంతో నిర్వహించిన మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. మండలంలోని తోపుచర్ల, ఇస్కబావిగూడెం, సీత్యాతండా, గండ్రవానిగూడెం, కుక్కడం గ్రామాలకు చెందిన 500 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందించారు. పాస్టర్ జాన్‌శాస్త్రి తీగల, వైద్యులు రామచంద్ర, భరత్, మోనోజ్జ, శ్రీకాంత్, శ్రీధర్, స్వామి, సామ్యూల్, కుసుమ పాల్గొన్నారు.

## గిరిజన ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడిగా కృష్ణకాంత్

కుర్ర కృష్ణకాంత్

మిర్యాలగూడ, జనవరి 7: తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడిగా మిర్యాలగూడకు చెందిన కృష్ణకాంత్ ఎన్నికయ్యారు. సంఘం జిల్లా కార్యవర్గాన్ని మంగళవారం దేవరకొండలోని బంజారా భవన్‌లో నిర్వహించారు. ప్రధాన కార్యదర్శిగా కెతావత్ పంతునాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టీజీయూఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు బాణావత్ సైదులునాయక్, ఉపాధ్యక్షుడు మూడ్ తిరుపతినాయక్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సంఘం నాయకులు హేమానాయక్, టాక్రు, మల్లేశ్, గిరి, మోతీలాల్, చందు పాల్గొన్నారు.

## కేటీఆర్‌పై సీఎం రేవంత్‌రెడ్డివి కక్ష్య సాధింపు చర్యలే

● సామాజిక కార్యకర్త పొనుగోటి చొక్కారావు

నల్లగొండ రూరల్, జనవరి 7: మాజీ మంత్రి కేటీఆర్‌పై సీఎం రేవంత్‌రెడ్డి కేవిట్‌కు వెళ్లడం కక్ష్య సాధింపు చర్యే అని సామాజిక కార్యకర్త పొనుగోటి చొక్కారావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ విషయం వివిధ ఎలక్ట్రానిక్ మీడియాల ద్వారా తనకు తెలిసిందన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడటం ముమ్మాటికీ ప్రభుత్వ అసమర్థ పాలనకు నిదర్శనమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిపై దృష్టి పెట్టకుండా కేవలం కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరిస్తున్నదని పేర్కొన్నారు.

### బోరు వేసేందుకు అనుమతి తీసుకోవాలి

నల్లగొండ, జనవరి 7: సెంట్రల్ గ్రౌండ్ వాటర్ అథారిటీ మార్గదర్శకాల ఆధారంగా జిల్లాలో ఇండ్లల్లో, వ్యవసాయ బావుల వద్ద బోర్లు వేయాలనుకునే వాల్లా 2023 చట్టం ప్రకారం తాసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసి అనుమతి తీసుకోవాలని జిల్లా భూగర్భ జల వనరులశాఖ అధికారి రేవతి మంగళవారం ఒక ప్రకటనలో సూ చించారు. బోరు బండ్ల యజమానులు కూడా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని. పారిశ్రామిక, మైనింగ్, బల్క్ వాటర్ సప్లై చేసేవారు భూగర్భ జల వనరుల శాఖ వద్ద అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

### రోడ్డు భద్రతపై వాహన దారులకు అవగాహన

మాడ్గులపల్లి, జనవరి 7: ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ఎంవీఐ వీరస్వామి, ఎస్ఐ కృష్ణయ్య అన్నారు. స్థానిక టోల్ గేట్ వద్ద రోడ్డు భద్రతపై వాహనదారులకు పోలీస్, టోల్‌గేట్ సిబ్బంది అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్, కారు నడిపే వారు సీట్ బెల్ట్‌ను ధరించాలన్నారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలను నడపవద్దన్నారు.

### తాళం వేసిన ఇంట్లో చోరీ

మిర్యాలగూడ రూరల్, జనవరి7 : మిర్యాలగూడ పట్టణంలోని కృష్ణమానసకానీలోని ఇంట్లో సోమవారం రాత్రి దొంగలు చొరబడి నగదు, నగలు ఎత్తుకెళ్లారు. రూరల్ ఎస్ఐ పిల్లి లోకేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. కృష్ణమానస కాలనీకి చెందిన పందిరి వేణు కుటుంబ సభ్యులతో కలిసి ఈ నెల 5న ఇంటికి తాళం వేసి తిరుపతి వెళ్లాడు. మంగళవారం ఉదయం తిరిగి వచ్చి చూడగా ఇంటి ప్రధాన ద్వారానికి వేసిన తాళం పగులగొట్టి ఉంది. దొంగలు బీరువా తాళాన్ని పగులగొట్టి అందులో ఉన్న 15 తులాల బంగారు ఆభరణాలు, వెండి, కొంత నగదు ఎత్తుకెళ్లినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఎస్ఐ ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. నల్లగొండ నుంచి క్లూస్ టీంను రప్పించి ఆధారాలు సేకరించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## నేటి నుంచి తక్కెళ్లపహాడ్‌లో జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు

శాలిగౌరారం, జనవరి7 : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండలంలోని తక్కెళ్లపహాడ్ గ్రామంలో ఈ నెల 8 నుంచి 16 వరకు ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.

### నేడు ఉచిత పశు వైద్య శిబిరం

నిడమనూరు, జనవరి 7 : నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని పార్వతీపురం, కామారెడ్డిగూడెం గ్రామాల్లో ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు మార్కెట్ కమిటీ కార్యదర్శి తోట చందర్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్వతీపురంలో ఉదయం 8 గంటలకు, కామారెడ్డిగూడెంలో ఉదయం 9 గంటలకు శిబిరాన్ని మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. పాడి రైతులు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలు విడుదల చేయాలి

నల్లగొండ రూరల్, జనవరి 7: మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు పెండింగ్ బిల్లులు, గౌరవ వేతనం వెంటనే విడుదల చేయాలని మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సీఐటీయూ) జిల్లా అధ్యక్షుడు పోలే సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని ముశంపల్లి, మేళ్లదుప్పలపల్లి, తొరగల్లు, వెలుగుపల్లి, జీకేఅన్నారం, రసూల్ పురం, అన్నారెడ్డిగూడ గ్రామాల పాఠశాలల్లో కార్మికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట యూనియన్ జిల్లా నాయకులు ఫాతిమా, బుచ్చమ్మ, లక్ష్మమ్మ, లింగమ్మ ఉన్నారు.

## సివిల్ సప్లై హమాలీల సమ్మె విరమణ

నల్లగొండ, జనవరి 7: తమ డిమాండ్లు నెరవేర్చాలను డిమాండ్ చేస్తూ వారం రోజులుగా సమ్మె చేస్తున్న సివిల్ సప్లై హమాలీలు మంగళవారం సమ్మె విరమించి విధుల్లో చేరుతున్నట్లు ప్రకటించారు. హైదరాబాద్ జలసౌధలో రాష్ట్ర సివిల్ సప్లైశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కార్మికులతో సమావేశమయ్యారు. తామిచ్చిన హామీలు అమలు చేస్తామని, గత అక్టోబర్‌లో చేసిన అగ్రిమెంట్‌ను త్వరలో అమలు చేస్తామని హామీ ఇవ్వడంతో సమ్మెను విరమిస్తున్నట్లు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, హమాలీల యూనియన్ నాయకులు వెంకటేశ్వర్లు, జానయ్య, బుచ్చయ్య తెలిపారు. బుధవారం నుంచి విధుల్లో చేరనున్నట్లు సివిల్ సప్లై డీఎంకు లేఖను అందించారు.

## విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి : డీఎస్పీ

చిట్యాల, జనవరి 7 : విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని యాంటి నార్కోటిక్స్ బ్యూరో డీఎస్పీ భిక్షపతి సూచించారు. మంగళవారం చిట్యాలలోని సరస్వతి జూనియర్ కళాశాల విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై ఆయన అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో నార్కట్‌పల్లి సీఐ నాగరాజు పాల్గొన్నారు.

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న నార్కోటిక్స్ డీఎస్పీ భిక్షపతి

## అంగన్‌వాడీలకు రూ.26వేల వేతనం ఇవ్వాలి

● ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

నల్లగొండ, జనవరి 7: ఐసీడీఎస్‌లో పనిచేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లకు నెలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం కలెక్టరేట్ ఎదుట అంగన్‌వాడీ కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. అనంతరం ఏఓ మోతీలాల్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మినీ అంగన్‌వాడీలకు పదోన్నతి ఇచ్చి తొమ్మిది నెలలైనా వారికి పెంచిన వేతనాలు అమలు చేయలేదన్నారు. అంగన్‌వాడీ టీచర్లకు సూపర్‌వైజర్‌గా పదోన్నతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. జీపీయాప్ సడలించి రిజిస్టర్లపై స్పష్టత ఇవ్వడంతో పాటు పెండింగ్‌లో ఉన్న ఇంటి అద్దెలు, గ్యాస్ బిల్స్, ఆరోగ్య లక్ష్మి బిల్లులు, ఈవెంట్, స్టేషనరీ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు శాంతకుమారి, విజయ, పద్మ, అంజలి, యాదమ్మ, కవిత, జయమ్మ, భాగ్యమ్మ, గీత పనివారల సంఘం జిల్లా కార్యదర్శి పబ్బు వీరస్వామి పాల్గొన్నారు.

## మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసిన బీఆర్ఎస్ నాయకులు


మాజీ సీఎం కేసీఆర్‌తో బీఆర్ఎస్ నాయకులు వెంకట్, షేక్ ఇస్మాయిల్

నార్కట్‌పల్లి/కొండమల్లేపల్లి : మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను బీఆర్ఎస్ యువజన సంఘం నాయకులు పుల్లెంల వెంకట్, షేక్ ఇస్మాయిల్ మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఎర్రబెల్లిలోని ఆయన వ్యవసాయ క్షేత్రంలో కేసీఆర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందించినట్లు వారు తెలిపారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

● ఎమ్మెల్యే వీరేశం

మోడల్ హౌస్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్, జనవరి 7 : అర్హులైన నిరుపేదకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయిస్తామని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం హామీ ఇచ్చారు. మంగళవారం పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయ సమీపంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గంలోని ఆరు మండలాలకు 3500 ఇండ్లు మంజూరయ్యాయని తెలిపారు. సొంత జాగా ఉండి ఇల్లు కట్టుకోలేని స్థితిలో ఉన్న నిరుపేదలను ఇప్పటికే అధికారులు ఎంపిక చేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చౌగోని రజితాశ్రీనివాస్, హౌసింగ్ డీఈ రామనర్సింహారెడ్డి, మండల ప్రత్యేకాధికారి కిరణ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ డి. బాలయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ నర్సింహ, ఏఈ మాధవి, మాజీ ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవీ గంగాధర్‌రావు, నాయకులు పాల్గొన్నారు.

## నర్సరీలను సక్రమంగా నిర్వహించాలి

● డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి

చందుపట్ల నర్సరీని పరిశీలిస్తున్న డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి

నకిరేకల్, జనవరి 7 : నర్సరీలను సక్రమంగా నిర్వహించాలని లేని పక్షంలో చర్యలు తీసుకుంటామని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి వై.శేఖర్ రెడ్డి హెచ్చరించారు. మంగళవారం మండలంలోని చందుపట్ల, మర్రూర్, మంగళపల్లి గ్రామాల్లోని నర్సరీలను ఆయన తనిఖీ చేశారు. మంగళపల్లి, చందుపట్ల నర్సరీల్లో మట్టి బ్యాగుల్లో గింజలు పెట్టే విధానంపై సిబ్బందికి సూచనలు చేశారు. ఆయన వెంట క్లస్టర్ ఏపీడీ నర్సింహారావు, ఏపీఓ రమణయ్య, క్లస్టర్ టెక్నికల్ అసిస్టెంట్ రమణ, టెక్నికల్ అసిస్టెంట్లు రాధాకిషన్, సూరయ్య, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు.

## లబ్ధిదారులకు డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వాలి

సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు రంగారెడ్డి

మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి

నల్లగొండ/చిట్యాల, జనవరి 7: లాటరీ ద్వారా ఎంపిక చేసిన డబుల్ బెడ్రూం లబ్ధిదారులకు న్యాయం